# రేపటి స్వర్గం

**(నాటకం)**

| | |
|---|---|
| దొరగారు | పూలపిల్ల |
| ముక్కు మనిషి | పిట్టల దొర |
| జమిందారు | మూగవాడు |
| బొక్కసం వీరాసామి దళారి | ముసలి పోలీసు |
| పిచ్చి మారాజు | పడుచు పోలీసు |
| కేతి నాయుడు - చాదస్తం మంత్రి | జాతకాల జ్ఞానయ్య |
| కేతినాయుడు | పాటగాడు బసవయ్య |
| యువకుడు | షేక్ హసన్ ఆలీఖాన్ - గారడీ వాడు |
| మీసాల అప్పల రాజు - వెర్రి సేనాధిపతి | |

**స్వాగత గీతం**

**పాటకథ**

**ఆందోళిక**

**ద్వి-దండకం**

**లేఖ**

**ప్రవేశ దరువు**

**ధిక్కరముల్**

**పిట్టలదొర కథనం**

**ప్రేమ గీతం**

**సవాలు పద్యం**

## ప్రార్థన

తుండమునేకదంతమును తోరపు బొజ్జయు వామహస్తమున్
కొండక గుజ్జురూపమున కోరిన విద్యల కెల్లా తండ్రివై

## స్వాగతగీతం

రండి రండి రండి రండి రండీ రండి
అందుకోండి అందుకోండి అందరు మా దండాలు
మా – అందరి దండాలు
ఇది అమ్మవారి సంబరాల వేళ
కలవాడు లేనివాడు కలిసే కొలిచే వేళ ॥
సత్తెమున్న అమ్మతల్లి కొలుపులు చేదామురండి
ఆపదలో ఆదుకొనే అమ్మతల్లి కాచేనని
గుండెనిండ నమ్మకంతొ రండి ॥

అరె! పెద్ద దొరలు వచ్చారే! – దండాలండి
పెద్ద దొరల వెనకాలే పెత్తందారులు – రండి! ॥
గడుసుదనం తెలియనోళ్లము
కరుకుదనం ఎరగనోళ్ళము
తెల్లనివన్నీ పాలని తేలికగా నమ్మెటోళ్ళం ॥

అందరు సల్లంగ ఉండె అదనుకోసము
అందరి మంచీ కోరే మనసు కోసము
దండాలు పెడుతున్నాం – గండాలు గడపమని
మంచి చెయ్యకుంటె మానె – మారణహోమం వద్దు ॥
దండాలు దండాలండి
దయవుంచి కాపాడండి ॥

## కథకుడి పాట

కథ చెబుతా వింటారా
ఓ అన్నలారా, అక్కలారా
కలకాలం జ్ఞాపకముండేది
కవి కాలం సంగతి చెప్పేది ॥

అనగనగా ఒక ఊళ్ళో
ఉన్నాడొక గార్ధభరాజు

గార్ధభరాజా?
ఔను, గాడిదరాజు!

కొమ్ములయితె లేవుగాని
కుమ్మేస్తానంటాడు
మెదడెట్లా లేదుకనక
కాళ్ళకు పని చెబుతాడు ॥

మెదడు కాళ్ళలో వుందన్నమాట!

అవతలి వాడేడుస్తూ వుంటే
తన ప్రతాపమే ననుకుంటాడు

ఓ మడేలు దగ్గర వుంటూ
మరొకడికి ఊడిగమేమిటి అంటూ
మడేలు జనాన్ని తంతూ
అతలాకుతలం చేసేవాడు ॥

ఇది పొగరు బోతుగాడిద అంటూ
జనమంతా తిడుతూవుంటే
పొగడ్తలే ననుకున్నాడు - గాడిదరాజు ॥

ఇరుగూ పొరుగూ సహించడు ॥గాడిదరాజు॥
చిన్నా పెద్దా చూడడు ॥గాడిదరాజు॥
దగ్గరికెవరైనా వస్తే
పెద్దపులై ఓండ్రిస్తాడు
తన ముందూ వెనకా ఎవరు నిలిచినా
గుడ్డితన్నులూ తంతాడు ॥గాడిదరాజు॥

దుష్టుడు వీడు దూరం అంటూ
తొలిగి తొలిగి పోయారు
జనమంతా -
నలిగి నలిగి పోయారు
చూశారా నా గొప్పతనం
నేనంటే ప్రతివాడికీ భయం

రొమ్ములు విరుచుకు నడిచాడు
తనకెవరు సాటని అరిచాడు ॥గాడిదరాజు॥

తన దగ్గరికెవరూ రారని
తన నీడ చూసినా భయపడి
పోతున్నారని -
ఝడిపించే వాడుంటే
సామాన్యుడు వణికేనని
ఝడిపిస్తూ బతకడమే
ఈ లోకం న్యాయమని
మనుషులతత్వం ఇదేనని
గార్ధభరాజు తెలుసుకుని
గర్వంతో గాండ్రించాడు ॥గాడిదరాజు॥

ఎవ్వడు వాడు?
ఎక్కడి వాడు?
ఎందుకు అక్కడ
నిలబడి ఉన్నాడు?

ఓండ్రించాడు, గాండ్రించాడు....
గబగబ పోయి గాడిదతన్నులు తన్నాడు.

ఎక్కడ నిలవాలన్నా
గార్ధభరాజున్నాడా అని గుసగుస
ఎక్కడ నడవాలన్నా
గాడిదరాజొస్తాడని గబగబ
బిక్కు బిక్కుగా బతికేరు
కకావికలుగా పోయారు ॥

భళానంది భాయి తమ్ముడా
మేల్ భళానోయ్ దాదానా ॥
పుట్టకొక్కడుగ చెట్టుకొక్కడుగ
పరుగులెత్తిన బడుగుజీవులు

వెనుదిరిగొక పరిచూశారు
ఒక్కరొక్కరుగ కూడారు

మనమేం అనకుండానే
మన మీదికి వస్తున్నాడీ దుష్టుడు
మనమేం చెయకుండానే
దండిస్తున్నాడీ దుష్టుడు –
నోరులెత్తి మాటాడి ఎరగమూ
కళ్ళనెత్తి కాటాడి ఎరగమూ ॥

మనమేం అనకుండానే మన మీదికి
మరీ మరీ వస్తున్నాడెందుకు?
తధిగిణతోం –

నువ్వు నేనూ వాడూ వీడూ
నలుగురమూ కలిసి వస్తే
ఏం చేస్తాడీ గాడిద? ॥ఏం చేస్తా॥

ఒక్కరొక్కరూ కలిసి
ఇద్దరు ముగ్గురు నలుగురై
పది మందీ పది దిక్కులనుంచి
వందలు వేలుగ కలిసి నిలిస్తే

ఎట్లా వస్తాడో చూద్దాము
ఈ గార్ధభరాజు
ఎట్లా తంతాడో చూద్దాము ॥
గాడిద రాజుల కాలితన్నులకు
గాడిదరాజుల గాండ్రింపులకు
స్వస్తి పలకడం పెద్దపనా?
శాస్తి చెయ్యడం తగని పనా?

అస్తు.....అస్తు.......అస్తు...........

దొర: ఏమిటి ఈ గాడిద కథ?

అర్థం లేని సొద!

పాటగాడు: ఇది అర్థం లేనిది కాదు -

ఇది సామాన్య శాస్త్రం

సామాన్యుడి శాస్త్రం

సామాన్యుడి శస్త్రం

ఇందులో మొదటి పాఠం ఇది -

వ్యష్టికే కవచమెపుడూ నష్టి

వ్యష్టికి బహువచనం పుష్టి -

సమిష్టే......పుష్టి -

## ఆందోళిక

(ఒక్కొక్కరు ఒక్కొక్క చరణంలో భాగం)

ఎక్కడివారు ఎందుకు వచ్చారేమిటి గుసగుసలు?

డాబూదర్పల చూస్తేనేమో పెద్ద మనుషులనిపిస్తోంది

వేషం భాషా చూస్తే కూడా గొప్ప మనుషులేననిపిస్తోంది.

దొంగచూపులూ, నంగిమాటలూ

దురుసు చేష్టలు చూస్తే మాత్రం

దుండగులేమోననిపిస్తోంది.

మన పాలిటి - యములేమోనని పిస్తోంది..

ఆయన ఎవరనుకున్నావ్?

పెద్ద మోతుబరి

మొన్న ఒక ఊరికి ఆసామి

నిన్నో? ఒక జిల్లా స్వంతదారు.

మరివాళ?

దేశానికి వెన్నెముక!

బాగా డబ్బుందా?

అబ్బో! పదితరాల దాకా

అట్లా చెప్పు. ఎక్కడ డబ్బుంటే అక్కడ అధికారం

అదేగా ఇవాల్టి తారకమంత్రం.

డబ్బుంటేమాత్రం - చిన్నా పెద్దా చూడొద్దూ?

మన జముకుల బసవన్నని తన్ని తన్ని తగలేస్తాడా?

మన ప్రాణం పూలపిల్ల - దాన్నట్లా
కసిరి కసిరి కొడతాడా?

ఆ చూపులు చూడు - ముక్కు మీద కోపం చూడు
ఆ గూడు పుఠానీ చూడూ - ఆగుడు గుడు గుంజం చూడు
అటు వూళ్ళో సంబరాలు
ఇటు పెద్దోళ్ళ మంతనాలు!
వీళ్ళ సంగతంతా అయోమయంగా ఉంది!
ఏం చెయ్యాలో తోచదు
ఏది మంచో ఏది సెబరో ఎరగం
పిచ్చి మారాజుకు తెలిస్తే
కుదురుస్తాడు వీళ్ళ తిక్క
అందరి మంచీ కోరే ఆ మారాజుకి
ఈ దుండగుల వైనం చెప్పడమెందుకు?
బాగా చెప్పావ్!
మంచి మనసును గాయపరిస్తే
మంచినీళ్ళు పుట్టవ్.......
రేప్పొద్దున్న మనం చెప్పకుండానే ఆయనకీ సంగతి తెలిస్తే
మళ్లీ ఏ మొహం పెట్టుకుని ఆయన్ని చూస్తాం?
మంచో సెడ్డో - ఆ మారాజుకే వదిలేద్దాం
ఆయన చెప్పినట్టు నడుచుకుందాం -
బ్రహ్మయ్యని పంపుదాం శివయ్యని రమ్మని -

## ద్వి-దండకం

జయజయ మహారాజరాజ నమో దివ్యరూప
నీ రూపంబునే జూచి ధన్యుండడనైతిన్ - మహీనాయకమ్మన్య -
నీ సాటి లేరెవ్వరీ జగతి -
నిన్ను గుర్తించితిన్ - నీ ముక్కు పొంకంబు గమనించితిన్ -
నీ వాసన ఖ్యాతి దేశమ్మునందంత ప్రఖ్యాతమై
ఎంతొ సంతోషమున్ గూర్చె
నీ కండ బలమందరకు తేటతెల్లంబుగాదా?
నీ అందమాకుండ మాకసాధ్యంబేదె? ఈ మూడు లోకాలలోలోన దాగున్న సర్వ

ప్రపంచాన్ని
　　　మీకైవసం చేయనా?
నీ తెలివి కెదురేది నేనెరుగనా? నీ బుద్ధి, పగవారి
　　　గెలిచేటినీ చాకచక్యం బమోఘమ్ముగాదే!
నీ బలము, నీ ధనము, రాజకీయమ్ములో నీకున్న మగతనము
　　　నా కండగా నిలిచినా ఈప్సితమ్మీడేరితే –
నీ తెలివి, నీ కలిమి నా వెంటనే ఉండి నా కలలు నిజములైతే
　　　సర్వలోకాన్ని అరచేతిలో నుంచి ఓ ఆట ఆడించమా?
　　　ఈ అఖిల ప్రపంచాన్నే కఛాత్రంబుగా ఏలమా?
ఓ కండబలపము చేత, దారుణ కాండ సముద్ధాత
ఓ స్వార్థ సంజాత
మనమిర్వరం గలిసి, ఒక చోట కొలువుండి, ఆర్డర్లు పాస్జేసి
　　　కార్యంబుసాఫల్యంబుగా జేయసమకట్టమనకింక అడ్డేది?
జయ జయ మహాదేవ! నీ శత్రువర్గాన్ని నామరూపాలు లేకుండా
　　　ఛేదించు నీ దివ్యప్రభావంబు కీర్తింపనేనెంతవాడన్
నమో శక్తి రూపా! నీ ఎత్తు పై ఎత్తు బింకంబు, నీ బుద్ధి,
　　　నీ చాకచక్యంబు, నీ నక్క జిత్తుల్, మహాదార, వర్ణింప
　　　నేనెంత వాడన్?
నమో దివ్యతేజా!
నమో సత్యభాషా?
నమో నిత్య పన్నాగశౌరీ!
　　　　　　　నమస్తే నమస్తే నమస్తే నమః

## పిచ్చి మారాజు ప్రవేశ దరువు

కొలువూ కూటముకూ వచ్చేనూ
పిచ్చిమా రాజుగారు　　　　　　॥కొ॥

కుడిఎడమల తన మంత్రి సత్తములు
నెయ్యముతో పలుకాడుచునుండగ　　॥కొ॥

సలలితముగ జనకూటములన్నిము
పలు విధంబులను ప్రస్తుతి చేయగ　　॥కొ॥

మొగమున వెలిగే మందహాసముతో
సకల జనుల కుశలమ్ము లడుగుచూ ॥కొ॥

ఖలుల గుండెలదర
పలుగాకు గుండెలు చెదర
పీడిత జనులకు ప్రీతినెరపుచు ॥కొ॥

## సంవాద దరువు

ముక్కు మనిషి, పిచ్చి మారాజు, యువకుడు

ము.మ: మాయగాడవైతివౌర! నీవు
హాయిగ నిచట నున్నా వదియేరా?
పి.మా: వెర్రిమాట లాడెదవేలా? మానవుర?
కరకు గుండెలకు కరుణ ఏమిటికి, పోరా -
యువ: నను కాపాడెదు దీనవత్సలుడ వీవె
నేనే పాపము ఎరుగను - దుర్మార్గుడు వీడె
ము.మ: మోసగించినది చాలదా? దోసమెంచ నీవెంత?
పి.మా: ఈ పిల్లవాని మొగము చూడవోయి!
శాంతిని ప్రేమను కోరె మనుషులు
మారణ కాండను, కోరరు, కోరరు -

రావయ్యా! నవయువకా
మనిషి ప్రాణమెంత విలువ?
చంపే బాణానికేమి తెలుసు
గాయపడ్డ మనసు ఊసు -
ము.మ: పిచ్చి పిచ్చి మాటలకేమీ? నిన్ను వదలను
నువు మా వాడివి; మాతోనే ఉండాలి -
యువ: కాదు కాదు నే ఉండను. వీళ్ళ వాణ్ణి నేను!
బతుకు విలువ తెలిసిన మహితాత్ములు వీళ్ళు
నేను వీళ్ళ వాణ్ణి.......ఉన్న వాళ్ళ కమ్ముడు పోని వాణ్ణి!!

## ధిక్కార గీతం

ధిక్కారములు సైతునా
కుటింజన - ధిక్కారములు సైతునా ॥ధిక్కా॥

నోటి మాటలూ నోట్లమూటలూ
పెద్దల పరపతి డబ్బూ దస్కం
అన్నీ వున్న ఆసామిని నేను - యీ ॥ధిక్కా॥

వేలిముద్రల నుంచి ఫోర్జరీలకు ఎదిగి
పన్నెండు కోర్టుల్లో హత్య కేసులనెదిరి
నన్నువ్వరాప లేరీ వేళ
నా వంక చూడలేరీ వేళ
అనుచు మీసం తిప్పి - ఢంకా బజాయించి
నేతనై ఎదిగాను - ఇప్పుడునే ॥ధిక్కా॥

పేరులేని ఊరులేని చెవులపిల్లి వెధవాయిలు
వీళ్ళంతా బయపెడితే ॥ధిక్కా॥

ఈ ఊరునాది, భూమినాది
అరువిచ్చే డబ్బునాది
పదవి నాది, పరువు నాది
భయపెట్టే కత్తినాది
నేడు నాది, రేపు నాది; కలకాలం కొలువు నాది
లేనివాళ్లు, కూలివాళ్ళు
చేవలేని బానిసోళ్ళు
వీళ్ళే నను ప్రశ్నిస్తే ॥ధిక్కా॥

## పూలపిల్ల ప్రేమ గీతం

ఎవరో, ఎవరో ప్రేమించామని, ప్రేమిస్తామని
మాటల బాసలు చేశారు మూటల బాసలు విప్పారు;
ఏనాడూ -

ఏనాడూ నే తొందరపడలేదు
నా గుండేమో – తత్తర పడలేదు.
ఈనాడో?
ఈ నాడేమో –
ఎవరూ, ఎవరూ
ప్రేమించామని, ప్రేమిస్తామని
మాటల బాసలు చెయలేదు
మాట మాత్రమూ అనలేదు
అయినా ఎందుకు
ఎందుకు గుండెకు ఆరాటం?
ఒళ్ళంతా ఈ స్వేదం ఎందుకు?
రెప్పల మధ్యన రెపరెపలాడే
కనిపించని ఆవేదన ఎందుకు?

ఎదకూ, వ్యధకూ ఏమిటి బంధం?

వ్యధ చెందే ఎదకే తెలుసు
వేదన బరువెంతో ॥

## లేఖ

శ్రీమద్రత్నాకర పుత్రికా ముఖారవింద మరందిపాన వినిశిత
మిళిందాయ మాన – నందనందన – ముచికుందవరది –
మందర ధర పరిహసిత – రాకాసుధాకర సుందర వదనార విందులు
శ్రీ శ్రీ శ్రీ పిచ్చి మారాజులుంగారి దివ్య సమ్ముఖమునకు –
అనేక సాష్టాంగదండ ప్రణామంబులాచరించి చాయంగల
విన్నపములు –
ఇచట దేవర వారి నిరంతరానంత కారుణ్య కటాక్షంబు
చేత సర్వులును సుఖము. అచట తమ శరణాగత భరణాతి
పూజ్య సామ్రాజ్య విభవాతి శయంబులు వ్రాయించి పంపించగల కర్తలు –

తదనంతరంబు – నిన్నటి దినంబున మీరు మమ్మాశీర్వదించి
పోయినక్షణమ్ము మొదలుకొని ఇచట మీ సమ్మానభృత్యవర్గము

కదుంగడు దుఃఖాంత రంగులై తమ రాకకు నిరంతర నిరీక్షణము
జేయుచుంటిరని విన్నపము. ఇచటి స్థితిగతులత్యంత ప్రమాద
కరంబులైనట్లు తోచెడిని. పరిసరమ్ముల పవిత్రములయ్యె.
మదోన్మత్తులైన స్వార్థపరుల దుశ్చర్యల కంతులేదయ్యె. అమాయకు
లవమానమాన సంచలితులైరి. తమ తమ నిత్య జీవన
విధానమ్మున కభ్యంతరంబు వాటిల్లన్ జూచి మన సహోదర
బృందము చింతాక్రాంతమనస్కంబైయుండె. తమ రాకకు
ముత్తెంపు చిప్ప తొలకరి వానపై ఎదురుచూచు చందమ్మున
నావించి ఎత్తైరంగుపైన చెచ్చర విచ్చే యంగలరని మనవి.
చిత్తగించవలెను. – ఇట్లు – తమ మిత్ర భృత్యబృందము.

ఇచట దేవర వారి నిరంతరానంత కారుణ్య కటాక్షంబు చేత సర్వులును సుఖము. అచట తమ శరణాగత భరణాతి పూజ్య సామ్రాజ్య విభవాతిశయంబులు వ్రాయించి పంపిచగలకర్తలు.

తదనంతరంబు – నిన్నటి దినంబున మీరు మమ్మాశీర్వదించి పోయిన క్షణమ్మువొదలుకొని ఇచట మీ సమ్మాన భృత్యవర్గము కదుంగడు దుఃఖాంతరంగలై తమ రాకకు నిరంతర నిరీక్షణము జేయుచుంటిరని విన్నపము. ఇచటి స్థితిగతులత్యంత ప్రమాద కరంబులైనట్లు తోచెడిని. పరిసరముల పవిత్రమ్ములయ్యె. మదోన్మత్తులైన స్వార్థపరుల దురాశాగత దుశ్యర్యలకంతు లేదయ్యె. అమాయకులవమాన మాన సంచలితులైరి. తమ తమ నిత్య జీవన విధానమున కభ్యంతరంబు వాటిల్లి మన సహోదర బృందంబు చింతాక్రాంతమనస్కులై యుండిరి. తమ రాక యావశ్యకమని విన్నవించుదుము. ఈ వివరంబులు మీ చిత్రంబున నోలించి ఎత్తైరంగుననైన చెచ్చెర లిచ్చేయవలెను. చిత్తగించవలెను.

## పృథ్వీ సూక్తం

భూమి మీద మమకారం చాలా గొప్పది – జననీ జన్మభూమీ
గిరిజనులకు దానిమీద మమకారం ఇంకా ఎక్కువ
ఊర్లోళ్లు వచ్చి గిరిజనుల పొలాలను తమ స్వలాభం కోసం
కొల్లగొట్టడం అనాదిగా వస్తున్నది.
దాన్ని వాళ్ళు పసిగట్టి ఎదురు తిరుగుతున్నది యీ మధ్యనే దానికి విప్లవాదుల వత్తాసు
ఒక తగాదాలో – కరుణాకరంని పోలీసుల చేత అరెస్టు చేయించాడు.
ఒక మంత్రి అతను జైల్లోనే మగ్గుతున్నాడు.
ఆ మంత్రి గారిని చంపారు విప్లవ వాదులు.
మరో నాయకుడికి అప్పుడు తెలిసింది సత్యానందం రాసిన

పాటను గిరిజనులు పాడుతున్నారని –
ఆ పాట అనుపానులు తెలుసుకునొ దాన్ని
అణిచివెయ్యాలని సమకట్టాడు. సత్యానందందానికి దగ్గరైన అతని
స్నేహితుణ్ణి, ఒక సి.ఐ.డి ఆఫీసర్ని, సత్యానందం పెంచుకున్న అమ్మాయిని
కలిసి మాట్లాడాడు. ఆ ఆధారాలతో సత్యానందాన్ని కలుస్తాడు –
సత్యానందం, సర్వారాయుడుల సంఘర్షణ – సంతూని ఊర్లోళ్ళు చంపారు
ఊర్లోళ్ళకి గిరిజనులకి వైరం. భూఆక్రమణల విషయంలో మున్నూ కొడుకు
మున్నూ, పోయిన కొడుకు కోసం ఏడుస్తూ వుంది.
గంటడు వస్తాడు. పెద్దకొడుకు. ఇద్దరూ వాళ్ళబాధలకి ఏడుస్తారు. కరుణాకరం వచ్చాడు
దానికి తగిని శాస్తి చెయ్యాలనుకున్నాడు. పోలీసులకరు రిపోర్ట్ ఇద్దామంటాడు. పోలీసులు
గొడవ వద్దంటంది.
మున్ను. గంటడు ఇస్తానంటాడు. విప్లవకారులు పగతీర్చుకోవాలంటారు. ఘర్షణ జరుగుతూ
ఉండగా సత్యానందం వస్తాడు.
అందరూ నిర్ఘాంతపోతారు. ఇంటి దగ్గరతల్లి చావు బతుకుల్లో వుంది. కొడుకును చూసి
చావాలంది. ఇంటికి రా నాయనా అంటాడు. రానంటాడు కరుణాకరనం. మరొక అమ్మ
కన్నీళ్లు తుడవడానికి  పోయేముందు నీ కన్నతల్లి కన్నీళ్ళు తుడవమంటుంది మున్నూ.
సరేనని వెడుతూ వుండగా పోలీసులు పట్టుకుపోతారు.

మున్నూ ఒక కొండరెడ్డి ముసల్ది. దానికి ఇద్దరు కొడుకులు. గంటడు, సంతూ. ఊర్లోళ్ళు వచ్చి గిరిజన భూముల్ని స్వాధీన పరుచుకున్నప్పుడు సంతూ వాళ్ళకు ఎదురు తిరిగాడు. సంతూకి కరుణాకరం గురువు. ఆయన ఆధ్వర్యంలో దాన్ని పెద్దల దృష్టికి తీసుకువచ్చి ఆ ప్రయత్నానికి గండికొడతాడు. భూస్వాములకి కోపం వచ్చి సంతూని చంపించారు.

మున్నూ, గంటడు పోయిన సంతూ కోసం ఏడుస్తూ వుంటారు. కరుణాకరం వచ్చాడు. చుట్టుపక్కల ఊళ్ళ వాళ్ళంతా కలిసి ధర్నా చెయ్యాలంటాడు. మరో పక్క విప్లవవాదులు భూస్వాముల్ని చంపాలంటారు. కరుణాకరం ఒప్పుకోడు. గంటడిని అందుకు ఒప్పిస్తాడు. ఇంతలో సత్యానందం వచ్చాడు. అందరూ నిర్ఘాంతపోయారు. తన భార్య చావుబతుకుల్లో ఉందని కొడుకును చూడాలంటున్నదని చెప్పాడు. కరుణాకరం ఇక్కడి ధర్నా ముఖ్యమంటాడు. కాని మున్నూ ఓ తల్లి కన్నీళ్ళు తుడవబోయేముందు కన్నతల్లి కన్నీళ్ళు తుడిచి రమ్మంటుంది దూరంగా ఓ గీతం వినిపిస్తుంది. ఆ ధర్నాకి ఏర్పాట్లు – జన సమీకరణ – కరుణాకరం తల్లిని చూడడానికి బయలుదేరతాడు. వాకిట్లోకి వచ్చేసరికి పోలీసులు అరెస్టు చేశారు.

పోలీసులు మార్చ్‌ఫాస్ట్ – అరెస్టు – మరోపక్క గిరిజనుల పాట

ఈ పరిస్థితులకు కారణమైన భూస్వాముల్ని చంపారు. అది సత్యానంద్, కరుణాకరాల మీదికి వచ్చింది. కరుణాకరాన్ని జైలు పాలు చేశారు. కాని సత్యానంద్ మీద ఆరోపణలు లేవు. గిరిజనులు పాడుకునే విప్లవగీతం, సత్యానందం రాశాడని మంత్రి సర్వారాయుడికి తెలిసింది. దానివల్లనే వాళ్ళు విప్లవ వాదులవుతున్నారని ఆయన విశ్వాసం. దాని సంగతి పసిగట్టాలిన నడుంకట్టాడు సర్వారాయుడు. ఆ పాట పేరు మరణగీతం.

ముందు దాసు (స్నేహితుడు)ని కలుస్తాడు సర్వారాయుడు. భయస్థుడు దాసు. ముందు ఏదో చెప్పినా – సత్యానందం చెప్పిన ఐదు మాటల్ని చెబుతాడు. కనకారావు దానికి సాక్ష్యం.

తరువాత సి.ఐ.డి. ఆఫీసరు పిలుస్తాడు. అతను మఫ్టీలో కరుణాకరంతో మెసిలాడు తోటి ఖైదీగా. తండ్రిమీద కోపం ఉంది కరుణాకరానికి ఆ మాటే చెపుతాడు.

తరువాత లలిత వస్తుంది. ముందు – సేసమిరా నాకేమీ తెలియదు, అంటుంది. కాని భర్త, కూతురు – వీళ్ళని ఏం జరుగుతుందో నని పెంచుకున్న తండ్రి దగ్గరకు వెళ్ళిపాట విషయం చెప్పమని అడగాలని నిశ్చయం చేసుకుంటుంది.

అంతకు ముందు సీన్‌లో గంటడ్ని కలుస్తాడు సర్వారాయుడు. గంటడి ఫ్లాష్‌బ్యాక్‌లో కరుణాకరాన్ని ఎట్లా అరెస్ట్ చేశారో చెబుతాడు. సర్వారాయుడు వాణ్ణి కొడతాడు. ఆ పాట పాడమంటాడు. వాడికి రెండు లైన్లే వచ్చు – నమ్మరు కనకారావు, సర్వారాయుడు. వాణ్ణి ఎంత హింసించినా వాడదే సమాధానం చెబుతాడు. చివరికి వాణ్ణి పంపిస్తారు.

ఆ తరువాత లలిత –సత్యానందాన్ని కలుస్తుంది. పరిస్థితి చెబుతుంది. సి.ఐ.డి వస్తాడు. తన కొడుకు విడుదల కావడానికి యిది మార్గంటాడు. దాసు వస్తాడు. తాను ఐదు విషయాలను గురించి అప్పుడే చెప్పానంటాడు.

గంటడు ఏడుస్తూ వస్తాడు. దూరంగా మున్నీ ఏడుపు వినిపిస్తుంది – సర్వారాయుడు వస్తాడు. వెనకటి విషయాలు జ్ఞాపకం చేస్తాడు – స్వార్థ రాజకీయాలను నిరసిస్తాడు సత్యానందం – ఇద్దరికీ ఘర్షణ – సర్వారాయుడు కొన్నాళ్ళు సత్యానందం శుశ్రూష చేశాడు –

సత్యానందం కొడుకును చూడగలనా అంటాడు – నువ్వు పాట ఏమిటో చెబితే – చూడొచ్చు నంటాడు. పోట్లాట జరుగుతూ వుండగా – సత్యానందం ఆ పాటను గురించి చెబుతాడు. ఆ పాట ఆనుపానులు చెబుతాడు.

తాను ఆ పాటను రాసింది ఒకందుకు, ఉపయోగిస్తున్నది మరొకందుకు – మంచిదే అంటాడు –

మాటా మాటా పెరుగుతుంది.  సర్వారాయుడి అసలు రంగు బయట పెట్టడంతో నాటకం ముగుస్తుంది.

దాసు, లలిత, వెంకటాచలం అందరూ వచ్చి ఆ పాట ఎందుకు ఎవర్ని గురించి రాశారో చెప్పమని ఒత్తిడి చేస్తారు. సత్యానందం తేలదు. సర్వారాయుడు వస్తాడు. పరిస్థితులన్నీ గందరగోళంగా ఉన్నాయి. తానిప్పుడు గిరిజనుల్ని రెచ్చగొట్టడం ఆపి, ఆ పాట వివరాలు చెప్పాలంటాడు. సత్యానందం సర్వారాయుణ్ని నిలదీస్తాడు. నా కొడుకును చూస్తానా అని అడుగుతాడు. నీ సమాధానాలమీద ఆధారపడి వుంటుందంటాడు. నీకేం కావాలంటాడు. పాట ఏమిటి, ఎందుకు రాశావు – అని అడుగుతాడు.

ఇప్పుడే ఈ పాట గిరిజనులందరూ పాడుకుంటున్నారు. ఇది ఎక్కడికి దారితీస్తుందో తెలియదు – దానిలో ఉన్న ఆముసలాడెవరు? ఫక్కున నవ్వి – తన జీవితం సంగతి చెబుతాడు – స్వార్ధరాజకీయాలు ప్రజల గుండెల చప్పుళ్ళకు ఎందుకు స్పందన యివ్వలేవో చెబుతాడు సర్వారాయుడు. సంపాదించిన ఆస్థుల్ని గురించి అడుగుతాడు. దేశం జన్మభూమి. నీ స్వంత రాష్ట్రం – నీ కన్నతల్లి – మరి గిరిజనులకు కాదా? భూమి తల్లిని నమ్ముకున్న వాళ్ళను తరిమికొట్టి వాళ్ళకు అన్యాయం చేస్తే – ఆ తల్లి వూరకోదు – ఆ తల్లికి ఆత్మార్పణ చేస్తాం మేమంతా – నువ్వు ఈ స్వశానాన్ని ఏలుకో – అని కొడుకుని పెద్దగా పిలుస్తూ పాటపాడుతూ ఒరిగిపోతాడు.

మాయలేడి

గుడిసెల్లో నివసించే కింది తరగతి జనం
చెడు అలవాట్లకు తేలిగ్గా బానిసయ్యే యువక వర్గం
అందులో ఒక ఆశాజీవి – కూతురు.
    తాను ఉద్యోగం చేస్తూ తండ్రినీ, తమ్ముళ్ళనీ కూడా ఏదో
    బతుకు తెరువు చూసుకోమంటుంది. కాని వాళ్ళు అడ్డదారులు
    వెతుకుతూ వుంటారు. ఇక విసిగా వాళ్ళను యింట్లో నుంచి వెళ్ళిపొమ్మంటుంది.
    పోట్టాట –
    పెద్దవాడు కాపుసారా రుచిచూపిస్తాడు. తండ్రి దానికి పెద్దదిక్కు
    అంటాడు – తండ్రి ఒప్పుకుని కూతురుని తిట్టి ఉంటే మా మాటవిని
    ఉండు అంటాడు –
కూతురుకు ఓ ప్రియుడు. ఆ ప్రియుడికి పెద్దకొడుక్కి పడదు. ముఠాలు
కడతారు – రాజకీయ నాయకులు వాళ్ళను తమ స్వార్థం కోసం
వాడుకుంటారు. ఒక గుడిసెల సంఘం నాయకుడు – పెద్దవాడితో
షరీకయినాడు – చిన్నవాడిని చిన్న చిన్న దొంగతనాలకి పంపుతాడు
అలా చేస్తే ఊరుకోనని పెద్దవాడు వార్నింగ్ ఇచ్చాడు.
    కాపుసారా, పోలీసులజులు, రాజకీయ నాయకుల జోక్యం

వగైరాలతో పెద్దకొడుక విసుగెత్తే సమయంలో అక్కడ తన విరోధితో
కలిసి కనిపిస్తుంది. అప్పతమ్ముళ్ళ పోట్లాట – తండ్రి ముందు
కొడుకు పక్షాన మాట్లాడినా చివరకు కూతురు పక్షాన మాట్లాడతాడు.
ఇంతలో చిన్నకొడుకు దొంగతనంలో పట్టుబడి జైలుకు వెళ్ళాడని వార్త –
తండ్రి తాగుడికి జూదానికి బానిసై వచ్చిన డబ్బునంతా
తగలేస్తూ వుంటాడు. కొడుక్కు తండ్రికి ఆ విషయంలో
పోట్లాట. గుడిసెల నాయకుడు వచ్చి కొత్త ప్రపోజల్ –
పక్కనే సినిమాలు వేయిద్దామని – ఆ వచ్చిన వాళ్ళకి సారా పోయించాలని –
అంతా తన ఆధిపత్యంలోనే జరగాలంటాడు తండ్రి....
సరేనంటాడు నాయకుడు – గత్యంతరం లేక –
స్నేహితుడితో ఛాలెంజ్ చేసి జూదం ఆడుతూ వుండగా
కూతురు చెరచబడి ఆత్మహత్యకు ప్రయత్నం చేసి, పడిపోతే
ఎవరో తీసుకువస్తారు –
Past & Present: Their perspection of the same situation -
ఈజీ వ్యామోహాలకు లొంగరాదని నిర్ణయం – అంతస్సూత్రంగా –